ప్రెస్ నోట్ కాకినాడ అక్టోబరు 5, 2018.

జిల్లాలో జ్వరాలపై అధికార యంత్రాంగం అప్రమత్తం

రేపటి నుండి వారం రోజుల పాటు మున్సిపాలటీల్లో శానిటేషన్ డ్రైవ్

జ్వరాలు నమోదయ్యే ప్రాంతాలలో ప్రత్యేక అధికారుల పర్యావేక్షణ

వైద్య, ఆరోగ్యశాఖ, మున్సిపల్ మండల అధికారులతో కలక్టర్ సమీక్ష

జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో డెంగ్యూ వ్యాధులు నమోదు కాడవడం పట్ల జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా సీరియస్ గా తీసుకొన్నారు. జిల్లాలో డెంగ్యూ వ్యాధి మూలంగా ఏ విధమైన మరణాలు సంబంవించకుండ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ మరియు పంచాయితీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం నాడు కాకినాడ కలక్టర్ హాలు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. శనివారం నాడు నుండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను వారం రోజుల పాటు నిర్వహించాలని, ఈ డ్రైవ్ ను వార్డుల వారిగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను సంబంధిత ఆర్.డిఓలు, సబ్ కలక్టర్ పర్యావేక్షించాలని కలక్టర్ ఆదేశించారు. కాకినాడ సిటీ, కాకినాడ రూరల్ పెదపూడి, సామర్లకోట, కరప, కాజులూరు, తొండంగి, కోటనందూరు, అయినవిల్లి, కడియం మండలాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలక్టరు ఆదేశించారు. డెంగ్యూ నమోదైన ప్రాంతాలకు వైద్య ఆరోగ్య శాఖ డివిజన్ స్థాయి అధికారులు వెంటనే వెళ్లి అక్కడ వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని డిఎం అండ్ హెచ్ఓ ను కలక్టర్ ఆదేశించారు. అదే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో చేపట్టే వ్యాధి నిరోధక కార్యక్రమాలను మున్సిపల్ కమీషనర్ల తో సమన్వయం చేయాలని వైద్య ఆరోగ్య సేవల జిల్లా కో-ఆర్డినేటరును కలక్టరు ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో వివిధ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఎంఎండిసి టీమ్ లు (మొబైల్ మెడికల్ డెంగ్యూ కంట్రోల్) ప్రతి వార్డును క్షుణంగా పరిశీలించి అవసరమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. వ్యాధి నిరోధక చర్యలలో భాగంగా మున్సిపాలిటీ డ్రైవ్ లలో అయిల్ బాల్స్ వడలడం వంటి పనులు చేపట్టాలని కలక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జెసి-2 సిహెచ్.సత్తిబాబు, మున్సిపల్ కమీషనర్ కాకినాడ కె.రమేష్ డిఎం అండ్ హెచ్ఓ టిఎస్ ఆర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)